కాంగ్రెస్ కుంభకోణాలకు కేరాఫ్

- ఆ పార్టీ నేతల మాటలు నమ్మద్దు
- నన్ను గెలిపిస్తే రూ. వెయ్యి కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- కాటారంలో సాముహిక వివాహాలు జరిపిస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్
- మహదేవ్‌పూర్ మండలంలో ప్రచారం

మహదేవ్‌పూర్ మండలంలో ప్రచారం చేస్తున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

కాళేశ్వరం, నవంబర్ 17: 'కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలకు కేరాఫ్ అని..ఆ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మితే అధోగతి పాలుకాక తప్పదు.' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. అరవైఏండ్లు దేశాన్ని పాలించిన ఆ పార్టీ అన్ని వర్గాలను నిండా ముంచింది..ఇప్పుడు పచ్చటి తెలంగాణను బుగ్గిపాలు చేసేందుకు అబద్ధపు గ్యారెంటీలతో ముందుకు వస్తున్నదని దుయ్యబట్టారు. ప్రజలు ఆలోచించాలని, వారి మాటలు నమ్మి భవిష్యత్‌ను పణంగా పెట్టుకోవద్దని సూచించారు. తనకు గతంలో ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, ఊరూరుకు అంబులెన్స్‌లను తిప్పించానని, పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా బడుల్లో మధ్యాహ్నం భోజనం పెట్టించానని చెప్పారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎన్నాడైనా పేదోడికి బుక్కెడు అన్నం పెట్టలేదు. ఆపదలో ఉన్నవారికి పైసా సాయం చేయలేదు. ప్రజలు ఆలోచించి పనిచేసిన వారిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. 'కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించినట్టు రికార్డులు చేసి బిల్లులు కాజేసిన్రని ఆరోపించారు. మీరింకా పూరి గుడిసెల్లోనే ఉండడాన్ని చూడలేకపోతున్న... సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వెయ్యి కోట్లు తెచ్చి గూడు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తా అని హామీ ఇచ్చారు. 24 గంటలు మీ మధ్యలోనే ఉంటాను... హైదరాబాద్‌లో ఉండే వ్యక్తిని మీరు కలవాలంటేనే ఎన్ని రోజులు పడుతుందో అర్థం చేసుకోండి అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అభ్యర్థించారు. శక్రవారం మహదేవపూర్ మండలం అన్నారం, నగేపల్లి,మద్దులపల్లి, కుంట్లం, పల్గుల గ్రామాల్లో ప్రచార యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం వచ్చినప్పుడు పరివాహక గ్రామాల్లోని పొలాల్లోకి వరద నీరు వస్తున్నందున సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవచ్చి కరకట్ట నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా పేదలకు వివాహాలు జరిపిస్తానని, హైదరాబాద్‌లో చదువుకునే మీ పిల్లలకు ఉచితంగా హాస్టల్ వసతి కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి దీవించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత, మండలాధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఉపాధ్యక్షుడు కొండగొర్ల సంతోష్, కాళేశ్వరం, పలుగుల, చంద్రుపల్లి,మహదేవపూర్ సర్పంచ్‌లు వసంత, లస్మయ్య, సురేందర్, శ్రీపతి బాపు, అన్నారం మాజీ సర్పంచ్ పానెం రాజబాపు, నాయకులు మంచినిల్ల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, ప్రకాష్, మనోహర్, పోటు శ్రావణ్ రెడ్డి, కావేరి శేఖర్, బర్ల కుమార్, మానెం వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 17: గోదావరిఖని గోదావరి వంతెన వద్ద ఉన్న చెక్‌పోస్టును శుక్రవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ మహిపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. పలు వాహనాలను తనిఖీతో పరిశీలించారు. మద్యం అక్రమ రవాణాను ఆరికట్టాలని స్బిందికి సూచించారు. అనంతరం పట్టణంలోని పలు మద్యం దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇక్కడ రామగుండం ఎక్సైజ్ సీఐ సుంకరి రమేశ్, ఎస్ఎస్‌టీ పరిశీలకులు రాజలింగం, ఎస్ఐ ఖాదర్, సిబ్బంది నరేశ్ ఉన్నారు.

రామగుండంలో ఓటుహక్కుపై అవగాహన

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 17: రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో శుక్రవారం ఓటు హక్కుపై చైతన్య రథంతో కళాజాతర బృందం అవగాహన కల్పించింది. ఆటపాటలతో కళాకారులు ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూపరాణి, మెప్మా సీఓలు, జూనియర్ అసిస్టెంట్‌లు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆర్‌పీలు ఉన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- గర్భిణులకు మెరుగైన వైద్యసేవలందించాలి
- పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్
- పెద్దపల్లి ఎంసీహెచ్‌లో ఆకస్మిక తనిఖీ
- వైద్యసేవలపై ఆరా

పెద్దపల్లి ఎంసీహెచ్‌లో పేషేంట్లు, వారి బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి టౌన్ నవంబర్ 17: ప్రభుత్వ దవాఖానకు వచ్చే గర్భిణులకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ వైద్యసిబ్బందికి సూచించారు. శుక్రవారం మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మఒడి, ల్యాబ్‌లు, వివిధ బ్లాక్‌లు, వార్డులను పరిశీలించారు. పేషెంట్లతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రానికి చికిత్స కోసం వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించాలని ఉద్బోధించారు. దవాఖానలో విధులు నిర్వహించే డాక్టర్లు ,సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సకాలంలో విధులకు హాజరుకావాలని, ఉదయం 9 గంటల వరకు ఓపీ సేవలు ప్రారంభించాలని కోరారు. దవాఖానలో ఫార్మసీ స్టోర్ ఏర్పాటుకు కావాల్సిన అవసరమైన అంచనాలు సిద్ధంచేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆస్తామాలజీ ఆపరేషన్ థియేటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ దవాఖాన డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాకాంత్, డీఏంఓ డాక్టర్ శౌరయ్య ఉన్నారు.

ధాన్యంలో తరుగుతీస్తే ఫిర్యాదు చేయాలి

పెద్దపల్లి కమాన్, నవంబర్ 17 : కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాణ్యమైన ధాన్యంలో తరుగు తీస్తే రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలని పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం పెద్దపల్లి మండలం అప్పన్నపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి ఎకరానికి ఎంత దిగుబడి వస్తుంది. ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్యాడీ క్లీనర్లు ఉపయోగించి ధాన్యం శుభ్రం చేయాలన్నారు. మద్దతు ధర ఇవ్వ కుంటే 1967 లేదా 180042500333 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సెంటర్లలో అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట అప్పన్నపేట ప్యాక్స్ కార్యదర్శి తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత ఉన్నారు.

బందంపల్లి ప్రైమరీ స్కూల్ సందర్శన

కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ బందంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. బందంపల్లి స్కూల్‌లోప్రతిపాదించిన ప్రహరీ, కిచెన్ షెడ్ మరమ్మత్తు పనులు, టాయిలెట్ నిర్మాణ పనులు, రన్నింగ్ వాటర్ పనులు పూర్తి కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి విద్య, సబ్జెక్టు సంబంధిత అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఎమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అంగన్‌వాడీ కార్యకర్తకు సూచించారు. ఇక్కడ సంబంధిత అధికారులు ఉన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)

Name and address of Candidate : **PUTTA MADHUKAR**, H.No. 2-15/8B, Srirama Colony, Manthani, Dist: Peddapalli-505184

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of the Election : TELANAGAN STATE LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : **24-MANTHANI**

I, PUTTA MADHUKAR a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending criminal Cases			Details about cases of conviction of Criminal Cases	
	Name of court	Case No. and Status of Case	Section (s) of Acts concerned and brief description of offence (s)	Name of the Court & date (s) of Order (s)	Description of offence (s) & Punishment imposed.
1	Charge sheet Not yet filed	FIR No. 131/2023 P.S Advai Mutharam Dt. Bhupalapally	171G, 188, 505, 504 R/W 34 IPC And Sec. 123(3A) and 125 of RP Act, A complaint was filed before Returning officer 24-Manthani Assembly Constuency by a congres party member and on the recommendation of RO-Manthani, the present case was registered on the allegation of violation of Model code of conduct of Election	NIL	NIL

In the case of election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituence.